# కమ్యూనిజం అజరామరం

- మరో వందేళ్లయినా ప్రజలతోనే
- స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు
- ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతజయంతి వేడుక
- ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు
- అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం జులై 20 నవభూమి ప్రతినిధి:** కమ్యూనిజం అజరామరం అని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల 8వ మహాసభ ఆదివారం ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని ఆవిష్కరించారు. సిహెచ్ మాధవరావు, పి రామచందర్, ఐదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పూటకో పార్టీ మారి రోజుకో కండువా కప్పుకోవడం గొప్పేంకాదని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడున్న కొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటువారు ఇటువారు అటు మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని యద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం



చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉన్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగి తే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బిఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ప్రపంచం వ్యాప్తంగా 260 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టుల పాలనలో ఉన్నారని, ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీయే అతి పెద్ద పార్టీ అని చెప్పారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతూ ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నానరని, దామాషా పద్దతిలో ఓట్లను లెక్కిస్తే ఎవ్వరి సత్తా ఏంటో తేలిపోతుందన్నారు. 1964వ సం. వరకు కమ్యూనిస్టులంతా కలిసే ఉన్నారని, ఆ తర్వాతే చీలికలువచ్చాయని, ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యం మనదే అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హతమారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్దమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వక వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుంది. కొందరు అంతా తామే అంటూ ఎక్కువగా ఊహించుకుంటున్నారన్నారు. అయినప్పటికీ మంచి వాతావరణంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులుగా కోరుకుంటున్నామని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందుకైనా సిపిఐ వెనుకాడదని చెప్పారు.గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక




సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

**ఖమ్మం కేంద్రంగా శతజయంతి వేడుక**

సిపిఐ శతజయంతి వేడుక డిసెంబర్ 26 న ఖమ్మం కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు కూనంనేని తెలిపారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక సంస్థల సమరానికి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ చరిత్రను ప్రజల్లోనికి తీసుకెళదామని, మనుష్యులంతా ఒక్కటే అని, అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని ప్రజలకు చాటి చెబుదామన్నారు. పోరాటాలతో ఎరుపెక్కిన ఈ నెలలో సరికొత్త ఉత్సాహంతో ఎర్రజెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ సర్కారు నమ్మె ద్వారా బుద్ధి చెప్పామని, ప్రజా క్షేత్రంలో తప్పుడు విధానాలు అనుసరించే వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మావోయిస్టులపై పారా మిలటరీ బలగాను మోహరించి నరహత్యలు చేయడం కాదని, మీకు చేతనైతే దేశంలో పేదరికం, అసమానతలు, అంతరాలు తొలగించాలని, అందరికీ అవసరమైన విద్యా, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇవేమీ చేతకాక విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు చేస్తూ భరతమాత పేరు చెప్పుకుంటూ దేశానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర


# నవభూమి



జిల్లా అనుబంధం

21 జులై,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in




## 22న పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారావత్ దేవా, కోర్సా రామకృష్ణ వెల్లడి

**పాల్వంచ టౌన్ జులై 20 నవభూమి:** ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ జులై 22న పాల్వంచ కేంద్రం లో భగత్ సింగ్ నగర్ లో జరుగుతుందని, ఈ జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శి దారావత్ దేవ, కోర్సా రామకృష్ణ జిల్లా యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు మాట్లాడుతూ సమాజ మార్పుల, అభివృద్ధిలో అగ్రభాగాన నిలబడే యువతను ఈ దేశ పాలక వర్గలు విస్మరిస్తున్నాయని, యువతను నిరుద్యోగ యువకులుగా నిలబెడుతున్నాయని, దేశ జనాభాలో 40 శాతానికి పైగా యువతి, యువకులు ప్రాబల్యం కలిగి ఉండి కూడా ఆకలి సూచీ పట్టికలో అగ్ర భాగాన ఉన్నామని అన్నారు. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్స్ లలో డాక్టర్స్, మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, యువకులకు గ్రంధాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జనరల్ కౌన్సిలింగ్ సందర్భంగా యువజనుల సమస్యలపై భవిష్యత్ ఉద్యమాలను నిర్మించుకోవడం కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రగతిశీల యువజన సంఘం మండలాల వారీగా యువత కదిలి ఈ జనరల్ కౌన్సిల్ సభను జయప్రదం చేయాలని కోరారు.

## 22న ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి పరిశీలకుల బృందం

**కొత్తగూడెం జులై 20 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కే ఎస్ ఎం లో ఏర్పాటు చేయనున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ ఆఫ్ యూనివర్సిటీ తెలంగాణ కి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ యోగితా రానా, హైయర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, యూనివర్సిటీని సందర్శించి కావాల్సిన సదుపాయాల కోసం ప్రతిపాదనలు అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ బృందం ఈనెల 22న యూనివర్సిటీని సందర్శించనుంది. అన్ని పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందించాలి



**ఎర్రుపాలెం,నవభూమి, జులై 20:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు వీరంకి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరి గిన వ్యవసాయ కార్మికసంఘం సమావేశం లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరు కులు పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగాగామాసు జోగయ్య మాట్లాడుతూ నిత్యవసర సరు కుల ధరలువిపరీతంగా పెరిగాయని,నిత్య వసరవస్తువుల ధరలు తగ్గించాలనిఅన్నారు. రేషన్ షాపులద్వారాబియ్యంతో పాటు గా నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని పని దినా లను పెంచాలని కోరారు. అనంతరం గ్రామ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ కాసింభి,రుద్ర పద్మ, సత్యవతి, సీతమ్మ, వెంకటేశ్వరి, శివమ్మ, కవలమ్మ,ప్రజా సంఘాల నాయకులు మద్దాల ప్రభాకర్,గౌర్రాజు రాములు తాళ్లూరి వెంకట నారాయణ, కూడేల్లి నాగేశ్వరరావు,వేముల వెంకటే శ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**గార్ల, నవభూమి, జులై 20:** గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, కం ప్యూటర్ సైన్స్ పాఠ్యాంశాలను బోధించేందుకు నీట్, ఎస్ఎల్ ఈ టి, పిహెచ్‌డి పూర్తి చేసిన అభ్యర్థులు పూర్తి బయోడేటాను ఈనెల 23 వ తేదీ లోగా దరఖాస్తులను స్థానిక డిగ్రీ కళాశాలలో అందించాలని కోరారు. దరఖా స్తుల పరిశీలన అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్ఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.

# డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ - 44 కేసులు నమోదు

**ఖమ్మం క్రైం, నవభూమి, జులై 20 :** ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని బైక్స్, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్‌కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రవి, రాము, సాగర్, అమీర్ అలీ, వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు





# సంక్షేమ పథకాల పంపిణీలో వివక్షత చూపిస్తే పుట్టగతులు ఉండవు

## ■ టిడిపి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం

**ఏనుకూరు నవభూమి జూలై 20 :** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా సంక్షేమ పథకాల పంపిణీలో ప్రజల్లో వివక్షత చూపిస్తే పుట్టగతులు ఉండవని టిడిపి జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామనామం అన్నారు. స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. టిడిపి కార్యకర్తలు ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గద్దెనెక్కిన తర్వాత సంక్షేమ పథకాలు టిడిపి కార్యకర్తలు రాకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే సైతం గతంలో టిడిపిలో ఉండి టిడిపి కార్యకర్తలు,నాయకులతో ఉన్న సత్సంబంధాలతోటే నియోజకవర్గంలో గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో వివక్షత చూపితే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సత్తా చూపిస్తామని తెలిపారు. భవిష్యత్తులో జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో టీడీపీ సత్తా




ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఇన్చార్జి చలపతిరావు, మండల పార్టీఅధ్యక్షుడు జాస్తి జనార్ధన్, నాయకులు తాళ్లూరి అప్పారావు, ఆర్ఎం రామయ్య,ఆర్ఎం వరలక్ష్మి,కొనకంచి రామకృష్ణ, తోట రాధాకృష్ణ,మండెపూడి శ్రీనివాసరావు, తాత సుధాకర్ రావు,కోపల రామారావు,వేముల రమేష్, మాదినేని అశోక్,ఎల్లంపల్లి వేణు,తోట గిరిజ తదితరులు పాల్గొన్నారు

# శాఖాంబరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి










**పాల్వంచ టౌన్ జూలై 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ప్రతి సంవత్సరం ఆషాడ మాసం లో అమ్మవారిని శాఖాంబరి దేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరి దేవి రూపంలో అలంకరించారు. అమ్మవారు శ్రీ శాఖాంబరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని కాకుండా దేవాలయమును వివిధ రకాల కూరగాయలు, పండ్లు పూలమాలలతో అలంకరించడంతో దేవాలయం శోభాయానంగా కనిపించటంతో భక్తులు ఆహ్లాదం చెందారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఆదివారం సెలవు దినం సందర్భంగా జిల్లా నలుమూలాల నుండే కాక ఇతర జిల్లాల నుండి అదేవిధంగా భద్రాచలం వెళ్లే భక్తులు రావడం తో దేవాలయం కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు, బోనాలు, వాహన పూజలు, తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్య గిరి ప్రసాద్, చెవు గాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాస్ రావు, దుగ్గిరాల సుధాకర్ లు పర్యవేక్షించారు.

# చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**గార్ల, నవభూమి, జులై 20:** చట్టానికి ఎవరూ అతీతులు కారని, సంఘానికి, చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ఎంతటి వారైనా వ్యవహరిస్తే చట్టపరంగా శిక్ష తప్పదని గార్ల - బయ్యారం సిఐ బి రవి కుమార్ అన్నారు. మండలం పరిధిలోని బుద్ధారం గ్రామంలో ఆదివారం కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిర్వహిస్తున్న గుడుంబా, బెల్ట్ షాపులను తనిఖీ చెయడం తో పాటు రిజిస్ట్రేషన్ లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా ఉండటం తో పాటు ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మైనర్ డ్రైవింగ్, మైనర్ బాలిక పెళ్లిలు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా



పాటించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్ఐ లు షేక్ రియాజ్ పాష, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ ఎన్నిక





**గుండాల జులై 20 నవభూమి:** గుండాల మండలం వేపలగడ్డ పగిడిద్ద రాజు గద్దెల వద్ద ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీని సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ మండల అధ్యక్షులుగా పెండేకట్ల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శిగా కల్తీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా ఈసం లెనిన్, మొక్కటి ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ తెల్లం కిరణ్, ప్రచార కార్యదర్శి అరేం సందీప్, కార్యదర్శి ఈసం శివాజీ, అరేం శేఖర్ ఎన్నుకోవడం జరిగింది. మండల కేంద్రంలో 1970 తరువాత వలస వచ్చిన గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నారని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని, లేని పక్షంలో మండల కేంద్రం వద్ద రిలే నిరాహార దీక్ష చేపడతామని, అలాగే 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్నటువంటి బహుళ అంతస్తుల నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని అన్నారు. మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణా మండలం దాటి వెళ్ళిపోతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఈ అక్రమ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దనసరి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు, ఇల్లందు మండల అధ్యక్షులు చింత ఉపేందర్, కిన్నర కిషోర్, మోకల వీరస్వామి, అరేం అప్పయ్య, వివిధ గ్రామాల నుంచి యువకులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్

## జిల్లా సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి - ఏకగ్రీవం

**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 20:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్, సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు మదిరలో జరిగిన 23వ మహాసభలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. మహాసభలలో 91 మందితో కౌన్సిల్ ను, 29 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంభంలో జన్మించారు. విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న సురేష్ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు. విద్యార్థి యువజన ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా, రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నారు. వీరిద్దరు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భాగం హేమంతరావు, మహమ్మద్ మౌలానా తదితరులు నూతన నాయకత్వాన్ని అభినందించారు.





# ప్రజాపంథా పార్టీకి మంగిత్యా సేవలు మరువలేనివి

## ■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ








**ఇల్లెందు రూరల్ జులై 20 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండలం అమర్ సింగ్ తండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) గ్రామ సీనియర్ నాయకులు బాదావత్ మాంగిత్య ఈ నెల 10వ తేదీన అనారోగ్యంతో మరణించారని, పార్టీ కోసం మంగిత్యా సేవలను మరువలేనివని పార్టీ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ కొనియాడారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బుర్ర రాఘవులు అధ్యక్షతన మగీత్య సంతాప జరిగింది. ఈ సంతాప సభకు సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా నాయకులు బోస్, డివిజన్ నాయకులు, మాజీ ఎంపీటీసీ అజ్మీర బిచ్చా హజరై మాట్లాడుతూ మంగిత్య పార్టీ కోసం గ్రామ స్థాయిలో ఎంతో పని చేశాడని, ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని వారన్నారు. పార్టీ పిలుపులను తూచా తప్పకుండా అమలు చేశాడని కొనియాడారు. ఈ ప్రాంతంలో పోడు భూములు కొట్టించే విషయంలో ముందుండి పోడు భూములు కొట్టించ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, కూర ముత్తక్క, గాంధీ, శాంతారావు, మోడెం రాంబాబు, బుర్ర లక్ష్మయ్య, చందావత్ బాలు, తులశ్య, ధర్మన్న, అజ్మీర వీరు, భూక్య పాష, కుంజ సమ్మయ్య, కోడి కృష్ణ, తేలే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగిత్యా స్థూప నిర్మాణానికి చంద్ర అరుణ శంకుస్థాపన చేశారు.

# మందడపు వెంకటేశ్వరరావు దశదిన కర్మలకు హాజరైన సిపిఐ నాయకులు



**అశ్వాపురం జులై 20 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామం నివాసి సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మందడపు వెంకటేశ్వరరావు గత కొద్ది రోజులు క్రితం ఆరోగ్యంతో మరణించగా ఆదివారం వారి దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించిన సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గం ఇంచార్జీ సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సహాయ కార్యదర్శులు కొండపర్తి ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ముద్దుశెట్టి నరసింహారావు, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పేదల ఎజెండే ఎమ్మార్పీఎస్ ఎజెండా

- ❑ పెన్షన్ పెంచేదాకా పోరాటం ఆగద
- ❑ ములకలపల్లి రవి మాదిగ




**అశ్వాపురం జూలై 20 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని గొల్లగూడెంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు యిసంపల్లి కృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ హాజరై జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అట్టి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాలలో దిమ్మల నిర్మాణం జరగలేదు. అట్టి గ్రామాలలో దిమ్మెల నిర్మాణం చేస్తూ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. దానిలో భాగంగానే అదివారం మన గొల్లగూడెం గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈనెల 24న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కొత్తగూడెం లో జరిగే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై సన్నాక సదస్సుకు విచ్చేయుచున్నారు. కావున ఈ గ్రామంలోని వృద్ధులు వితంతువులు అందరూ అట్టి జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేసి ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల సుధాకర్ మాదిగ, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఏహెచ్పీఎస్ నాయకులు మల్లె శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ బొలినేని గణేష్, దేవ సహాయం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, మల్లె సరస్వతి, కత్తి సీత, రాంబాబు పాల్గొన్నారు

## కస్తూరిభా కాలేజీలో ఖాళీగా ఉన్న సీట్లు



**గుండాల జులై 20 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) గుండాల పాఠశాల మరియు కళాశాల నందు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్ 22 జులై 2025న నిర్వహించబడును. గ్రూపుల వారిగా ఖాళీల వివరాలు సిఈసి – 30 ఖాళీలు, ఎం పి హెచ్ డబ్ల్యూ– 20 ఖాళీలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పాఠశాల మరియు కళాశాల ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ బి. విజయలక్ష్మి తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 9502135811.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లతో అశ్వాపురం మండలంలో అన్ని చెరువులు నింపాలి

### జిల్లా రైతాంగానికి సాగునీరు ఇవ్వాలి
### సిపిఎం అశ్వాపురం మండల కమిటీ డిమాండ్



**అశ్వాపురం జూలై 20 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం అదివారం అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సర్గం బాలనరసయ్య మాట్లాడుతూ మండలంలో వర్షాలు లేక చెరువులు అన్ని ఎండిపోతుంటే ఈ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీటిని ఇతర ప్రాంతాలకు తరలించకపోవడం దుర్మార్గమైన చర్య అని, ఈ మండల రైతుల గోస ఈ ప్రభుత్వానికి అవసరం లేదా అని ప్రశ్నించారు. అశ్వాపురం మండలం, జిల్లా రైతాంగానికి నీరందించి ఇతర ప్రాంతాలకు నీరు తీసుకెళ్తే బాగుంటదని, లేనియెడల రాజకీయాలకు అతీతంగా రైతులను సమీకరించి భవిష్యత్తులో సీతారామ ప్రాజెక్టు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పోరాటంలో రైతాంగం మొత్తం పాల్గొనాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు దండి రాములు, పినికేసి సుధాకర్ రెడ్డి. బద్ధం శంబిరెడ్డి, మోకాల రమేష్, బొమ్మ రాతి రామయ్య, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బాలో స్పాట్ అడ్మిషన్స్: స్పెషల్ ఆఫీసర్ శారద

**అన్నపురెడ్డిపల్లి జులై 20 నవభూమి:** మండలంలో గల కస్తూర్బా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ శారద తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈమె విలేకర్లతో మాట్లాడారు. ఎంపీసీ లో 20 సీట్లు, బైపిసి గ్రూపులో 10 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 21 సోమవారం రోజు కళాశాలకు వచ్చి అడ్మిషన్స్ పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

## ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్లో ఘనంగా ఇంటర్నేషనల్ మూన్ డే










**మణుగూరు జులై 20 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం సీ టైప్ లోని ఎక్స్ లెంట్ హైస్కూల్ లో ఇంటర్నేషనల్ మూన్ డే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల్లో మనో వైజ్ఞానిక వికాసాన్ని వెలికి తీసే కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో మానసిక ఒత్తిడిని తొలగించి దేశం గర్వించదగ్గ స్థాయిలో వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఒక నీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఒక కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ వారిలాగా దేశానికి గొప్ప శాస్త్రవేత్తలు, పరిశోధకులుగా తయారవుతారని ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ అన్నారు. ఈ సందర్భంగా మణుగూరు సి టైప్ లోని ఎక్స్ లెంట్ స్టార్ హైస్కూల్లో శనివారం నాడు ఇంటర్నేషనల్ మూన్ డే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మొట్టమొదటిసారిగా చంద్రుడిపై అడుగుపెట్టిన నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ వేషధారణలో పిల్లల్ని అల్లరించారు. పిల్లలు చంద్రుడి యొక్క విశిష్టత గురించి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ ఖాదర్ మాట్లాడుతూ మన భారతదేశం వైజ్ఞానికంగా ఎదిగినది పిల్లలు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లే కాకుండా వైజ్ఞానికంలో కూడా రాణించాలని ఆయన కోరారు. అనంతరం డైరెక్టర్ గబ్బర్ మాట్లాడుతూ ఈ పాఠశాల నుంచి ఎంతోమంది విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉన్నారని, వారి భవిష్యత్తుకు మా పాఠశాల చక్కటి పునాది వేస్తుందని మా ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరికీ చక్కటి సహకారం అందిస్తున్నారని, ఇంకా ఈ పాఠశాల నుండి దేశం గర్వించదగ్గ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుంది

### ■ బామ్ సెఫ్ నల్ల శ్రీధర్






**కొత్తగూడెం జులై 20 నవభూమి ప్రతినిధి:** చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని, బామ్ సెఫ్ నేషనల్ క్యాడర్, తెలంగాణ ఇంచార్జ్ నల్ల శ్రీధర్ అన్నారు. ఆదివారం రామవరంలోని ఎస్సిబి నగర్ మోడర్న్ ఇక్రా స్కూల్లో జరిగిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్రలో ఏం జరిగింది, జరుగుతుంది, జరగబోతుంది అనే విషయాల పైన అవగాహనను పెంచుకోవాలన్నారు. చరిత్ర, సమాజం ఎడల మిడిమిడి జ్ఞానం చాలా నష్ట దాయకమని తెలిపారు. విద్య లేకపోతే, విజ్ఞానం లేకుండాపోతోంది, విజ్ఞానం లేకపోతే నైతికత లేకుండా పోతుంది, నైతికత లేకపోతే ఐక్యత లేకుండా పోతుందన్నారు. భారతదేశ సామాజిక ఉద్యమకారులైన వారిని నిత్యం మననం చేసుకోవాలన్నారు. బిర్సా ముండ ఆధ్వర్యంలో 17వ శతాబ్దంలోనే మాభూమి మాదేనంటూ, స్వాతంత్ర ఉద్యమం నడిపి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత మనకి ఉందన్నారు. కేరళలో నారాయణ గురు ప్రజలందరినీ గుడులకు అనుమతించాలని ఉద్యమించడమే కాకుండా, వందలాది గుడులను నిర్మించి విద్య నేర్పించారని తెలిపారు. 1902లోనే మొదటిసారి 50 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన సాహు మహారాజ్ ఆదర్శనీయుడన్నారు. మద్రాస్ లో పెరియార్ ఇ.వి.రామసామి నేతృత్వంలోనే అందరికీ సమానత్వాన్ని అమలు చేశారన్నారు. రాష్ట్ర పిత జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో 200 సంవత్సరాల క్రితమే బాలికలకు పాఠశాలలు నిర్మించి విద్యను అందించారని వెల్లడించారు.

వీరందరికీ ఆదర్శమైన గౌతమ బుద్ధుడు మానవతా విలువలను, మనిషి జీవన విధానాన్ని, నైతిక విలువలను బోధించడమే కాకుండా, ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడుగా పేరుగాంచి అభివృద్ధికర సమాజానికి బాటలు వేశారన్నారు. బుద్ధిజాన్ని ఎల్లలు దాటించిన సామ్రాట్ అశోక అడుగుజాడల్లో నడిచిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధున్నీ, రాష్ట్ర పిత పూలేని గురువులుగా ప్రకటించుకొని, ప్రపంచ విద్యావంతుడుగా పేరుగాంచి, అందరికీ సమానత్వాన్ని పంచే రాజ్యాంగాన్ని మనకి అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని శ్రీధర్ అన్నారు. కాగా క్యాడర్ క్యాంపకు ముందు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, మొక్కల ప్రేమికుడు చిరంజీవి ఆఫాన్, సంతోష్ కుమార్లు అతిథులకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ కు గుర్తుగా బాసిత్ నేతృత్వంలో సుగుణారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, బాలశౌరి, మల్లెల రామనాథం, కొండ పెద్దన్న, శివ, నబీ సాహెబ్, పర్వీన్, వేంకటముత్యం, కృష్ణయ్య, ఛత్రునాయక్, ప్రసాద్ లు స్కూల్లో మొక్కలను నాటారు.

## మందడపు వెంకటేశ్వరరావు దశదినకర్మలకు హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం

### నివాళులర్పించిన పాయం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**అశ్వాపురం జులై 20 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామం నందు ఆదివారం మందడపు వెంకటేశ్వరరావు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రంథాలయ చైర్మన్ వీరబాబును కలిసిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజేష్



**కొత్తగూడెం జూలై 20 నవభూమి ప్రతినిధి:** నూతనంగా నియమితులైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, నాతరగ నరేష్

## ప్రజావాణి రద్దు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం జూలై 20 నవభూమి ప్రతినిధి:** సోమవారం బోనాలు పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐడిఓసి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# విద్యా వైద్యంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

- ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పీ రోహిత్ రాజ్



**జూలురుపాడు,జూలై 20 (నవభూమి ప్రతినిధి)–** మనిషి కి విచక్షణా జ్ఞానాన్ని అందించే విద్యా ప్రాముఖ్యమైనదని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని తల్లి దండ్రులు తమ బిడ్డలను విధిగా పాఠశాలకు పంపించాలని భద్రాద్రి జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని నల్లబండబోడు గ్రామంలో మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి శాంతి సామరస్యంతో పాటు విద్యా వైద్యం అందుబాటులో ఉంటే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందన్నారు.దేశాభివృద్ధికి యువ శక్తి అత్యంత అవశ్యకమని గ్రామాల్లో విద్యావంతులైన యువత గ్రామం విడిచి తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు చేస్తూ ఆదర్శంగా నిలువాలని సూచించారు.ప్రతి ఒక్కరు, పరిసరాల,వ్యక్తి గత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఒక వేళ అనారోగ్యం పాలైతే వైద్యులు సూచించిన విధంగా మందులు వాడటం వారి సలహాలతో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఘర్షణలు,గొడవలు నివారించాలని వ్యక్తులు సమూహాల మధ్య శాంతి సామరస్యత నెలకొల్పేందకు కృషి చేయాలన్నారు. నల్లబండ బోడు గ్రామం శాంతియుతంగా ఉన్నట్లు పోలీస్ అధికారులు చెప్పారని దానిని కొనసాగించి మండలంలో ఆదర్శంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమ నిర్వాహకులను వైద్య సేవలు అందించాటానికి వచ్చిన వైద్యులు ఇరుకు బాబు రావు,జయశ్రీ,రాజశేఖర్ అయ్యప్ప,స్రవంతి లను ఉచితంగా మందులు పంపిణీ చేసిన కాకర్ల గ్రామానికి భద్రాద్రి జిల్లా ఫార్మసిస్ట్ సంఘం జిల్లా బాధ్యులు ఢిల్లీ వెంకటేశ్వర్లు ను అభినందించారు. ఈ కార్య క్రమంలో కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్,స్థానిక సి ఐ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్సై రవి,హెడ్ కానిస్టేబుల్ దయానంద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక చంద్ర శేఖర్,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు







**అశ్వారావుపేట టౌన్ జూలై 21 నవభూమి:** మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట మండలం, నారంవారిగూడెం కాలనిలో సుమారు 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు కుప్పల కృష్ణ, సంగ రాంబాబు, ఎదిరాజు రాంపండు, దానం రటాలు, ముప్పిడి కృష్ణ వేణి, నిరజమ్మ తదితర కుటుంబాలు). ఈ సందర్భంగా వారందరికీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల అంటే సుమారు 2సం.కావస్తున్న మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తులం బంగారం ఊసే లేదని కేసీఆర్ కిట్,న్యూట్రీషియన్ కోట్లను శాశ్వతంగా ఆపేసి ఎంతో మందికి అన్యాయం చేశారని కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నేను వెళ్ళి ఏది అడిగినా వెంటనే మంజూరు చేసి ఇచ్చారని అందులో భాగంగానే అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి,డయాలసిస్ సెంటర్, ఆర్టీవో ఆఫీస్, డిగ్రీ కళాశాల, సెంట్రల్ లైటింగ్, దమ్మపేటలో కోర్టు, సెంట్రల్ లైటింగ్, 10 పడకల ఆసుపత్రి భవనం, ములకలపల్లిలో సెంట్రల్ లైటింగ్, పి హెచ్ సి భవనం, అనేక బ్రిడ్జిలు, అన్నపురెడ్డిపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి పనులు ఉన్నాయని అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్నా మీరు చేసింది ఏంటో ఒక్కటైనా చెప్పాలని... చెప్పకపోగా ఇటీవలే అశ్వారావుపేట వచ్చిన మంత్రి గారు సైతం సెంట్రల్ లైటింగ్ పనులు వారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉందని..18నెలల అవుతున్న ఆ పనులు చేపించలేని కాంగ్రెస్ వారు ఇలా అబద్ధాలు చెప్పడం వారి విజ్ఞతకే ఆది వదిలేస్తున్నానని, దుమ్ము ధూళితో అశ్వారావుపేట ప్రజలు నరకం చూస్తున్నారని, కాంగ్రెస్ ని ఎందుకు గెలిపించాంరా బాబు అని తలలు పట్టుకుంటున్నారని, బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 26వేల ఎకరాలకు పొడు భూమి పట్టాలు ఎకరానికి 5000 రూపాయలు రైతు బంధు జమ చేసి ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఎకరాలకు పోడు భూమి పట్టాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 2021 లో కూడా నూతన రేషన్ కార్డులను బీ ఆర్ ఎస్ పార్టీ ఇచ్చామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే ఒక సమావేశంలో మా నాయకులకు సవాలు విసిరితే ఆ సవాలును స్వీకరించిన కెటిఆర్ చర్చించడానికి వస్తె సవాలు చేసిన ముఖ్యమంత్రి రాకుండా ఆగమేఘాల మీద డిల్లీ పారిపోయారని, యువకుల నుంచి వృద్ధుల వరకు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని, వారందరూ కూడా మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ఎదురు చూస్తున్నారని, అందులో భాగంగానే నేడు 40కుటుంబాలు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారని.ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా చాలా మంది వస్తారని.త్వరలో అన్ని గ్రామాల్లో పర్యటనలు, సమావేశాలు పెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి, మండల బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు, మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ, జె శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ లు నారం రాజ్ శేఖర్, నరం రాధ, మోటూరి మోహన్, గణేష్, దుర్గారావు, తాళం సూరి, నక్క రాంబాబు, ధర్మ, వెంకన్న, చిన్నబ్బాయి, డేరంగుల శ్రీను, తగరం హరి, అమీర్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి



కొత్తగూడెం జూలై 20 నవభూమి ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసి రెడ్డి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన చుంచుపల్లి మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటు చేసుకుంది. ఆయనతో పాటు సంయుక్త కార్యదర్శిగా గనిగాళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా పోలమూరి శ్రీనివాస్ నియమి తులయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడంతోపాటు నెలకొన్న సమస్యలను జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్ఠాన నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కాకర్ల వేణుగోపాలస్వామిని దర్శించుకున్న వైద్యులు



జూలురుపాడు, జూలై 20 (నవభూమి ప్రతినిధి)– మండల పరిధిలోని కాకర్ల గ్రామంలోని పాలగుట్ట పై స్వయంభూ గా వెలసిన రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి దేవాలయాన్ని జిల్లా కేంద్రానికి చెందిన అమృత నర్సింగ్ హోం అధినేత డాక్టర్ ఇరుకు బాబురావు దంపతులు, ప్రవంతి వైద్యశాల డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప దంపతులు ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. పురోహితులు గోత్రనామార్చనతో ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. చైర్మన్ ఆలయ విశిష్టతను వైద్యులకు వివరించారు. ఎత్తైన కొండపై వెలసిన దేవాలయం ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని ప్రకృతి పరిసరాలు చాల అపురూపంగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓ బి సి సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు,రాచబంటి వెంకట నర్సయ్య ఉన్నారు.

## కాలువలో పూడిక తీశారు! ఎత్తడం మరిచారు!!

అశ్వారావుపేట జూలై 15 నవభూమి ప్రతినిధి: అశ్వరావుపేట ముస్లిం బజార్లో కాలువలో మట్టి తీసి పక్కన రోడ్డు పై వేశారు. 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఆ మట్టి తీయకపోవడంతో వర్షాలకు మళ్లీ మట్టి కాలువలోకి వెళ్లి పూడుకుపోయింది. దీంతో అసలే వర్షాకాలం కాలువలో పందులు కుక్కలు తవ్వుతున్నాయి. దోమలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు అలసత్వం వీడి కాలువను శుభ్రం చేయించి బ్లీచింగ్ చెల్లించాలని ప్రజా సమస్యల పై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



## బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్,ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పఠాన్‌చెరు – నవభూమి ప్రతినిధి ఆషాఢమాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని ఆయా కాలనీలలో గల అమ్మ వారి దేవాలయాలను పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద బోనాల పండగ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివేకానందనగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావులు





కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బోనాల పండుగను పురస్కరించుకుని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న శ్రీ అమ్మవారి ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ ఆయురారోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, జగదీష్ గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్, బాబురావు, మధు, బాబు, మాధవి రెడ్డి, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో ఒకని అదృశ్యం

■ భార్య కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు

■ ఆన్‌లైన్ ట్రేడింగ్ వ్యసనమే కారణమా?



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పరిధిలోని మైత్రి నివాస్, రోడ్ నంబర్ 2లో నివసించే కే. నాగార్జున రెడ్డి (35) అనే ప్రైవేట్ ఉద్యోగి అదృశ్యమయ్యాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్‌కు బానిసై, డబ్బు పోగొట్టుకున్నాడని, ఈ క్రమంలోనే ఇంటి నుంచి వెళ్లిపోయాడని భార్య టీ. కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గత 3 సంవత్సరాలుగా కేపీహెచ్‌బీలోని మైత్రి నివాస్‌లో కామేశ్వరి తన కుటుంబంతో నివసిస్తున్నారు. కొంతకాలంగా ఆమె భర్త నాగార్జున రెడ్డి ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తూ దానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో భారీగా డబ్బులు నష్టపోవడంతో ఇంటి విషయాలను పట్టించుకోకుండా, డబ్బు విషయంలో తరచుగా భార్యతో గొడవపడేవాడు. జూలై 5, 2025న మధ్యాహ్నం 1 గంటకు నాగార్జున రెడ్డి డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. అదే రోజు రాత్రి ఆమెకు నేను వెళ్ళిపోతున్నాను, మీ బతుకు మీ బతకండి, నా బ్రతుకు నేను చూసుకుంటానని మెసేజ్ పంపాడు. అప్పటి నుంచి అతని మొబైల్ నంబర్లు 9133460550, 7013048746 స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. కొన్నిసార్లు రింగ్ అవుతున్నా స్పందించడం లేదని కామేశ్వరి తెలిపారు. గతంలో కూడా నాగార్జున రెడ్డి 20 రోజులు ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చాడని, అప్పుల కారణంగానే ఇప్పుడు కూడా వెళ్లిపోయి ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీ. కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ శ్రీ కే. బాబా రావు దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ –నవభూమి: ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్, ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని న్యూ శ్రీనివాస్ నగర్ పోచమ్మ దేవాలయం, కాప్రా ఎల్లారెడ్డి గూడ,సాయిరాం కాలనీ పోచమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈకార్యక్రమంలో కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజ్,అంజి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,ఏఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, నాగరాజు,పాకాల రాజు, అల్లూరయ్య,నరసింహ,విఠల్ నాయక్,లింగం,సుంకు శ్రీకాంత్ రెడ్డి,భూపాల్ రెడ్డి,అజీజ్,నర్సింహ,పూర్ణ యాదవ్,రాకేష్ యాదవ్, తోటకూర.శ్రీకాంత్,సత్యనారాయణ,డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

